ఉద్యమాన్ని మలుపుతిప్పిన కేసీఆర్ దీక్ష

- అభివృద్ధిని మరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అక్రమ కేసులు, పెరిగిన నిర్బంధం
- దీక్ష దివస్‌లో బాల్క సుమన్



దీక్ష దివస్‌లో మాట్లాడుతున్న బాల్క సుమన్

నస్పూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్ష తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. నస్పూర్‌లోని బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో స్వరాష్ట్ర కలను నిర్దేశించిన రోజు దీక్షా -దీవస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లా ఇన్‌చార్జీ తుల ఉమా, మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్యలు పాల్గొన్నారు. ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా దీక్షకు దిగిన కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు.

అనంతరం వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు, ఉద్యమంలో అసువులు బాసిన తెలంగాణ ఉద్యమ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ ఉద్యమం, రాష్ట్ర సాధన వరకు సాగిన దృశ్యాలను 20 నిమిషాల నిడివి కలిగిన డ్యాకుమెంటరీని ప్రదర్శించారు. బీఆర్ఎస్ భవనంలో ఫొటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేశారు. బాల్క సుమన్ మాట్లా డుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా ఏప్రిల్ 27-2001న గులాబీ జెండాను ఎగరవేసి మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన మహనీయుడు కేసీఆర్ అని అన్నారు. స్వరాష్ట్ర కల సాకారానికి పునాది వేసిన రోజుగా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయిన శుభదినమన్నారు. సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో తెలంగాణలోని ప్రతీ వ్యక్తి, ప్రతీ వర్గం జీవన విధానం ఛిద్రమైందన్నారు. మళ్ళీ ఆ రోజులు దాపురించాయని, కాం గ్రెస్‌కు తెలంగాణలో ఎందుకు అధికారం ఇచ్చామని ప్రజలు బాధపడుతు న్నారు. పేదల ఇళ్లను హైడ్రా పేరిట కూల్చివేతలు, నాయకులపై అక్రమ కేసులు, నిర్బంధాలతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారం శాశ్వతం కాదని, ఈ రోజు మీరుంటే రేపు మా పార్టీ అధికారంలోకి వస్తుందని, అధికారంలో ఉన్నవారితో పాటు, అధికారులు కూడా సమన్వయం పాటించాలన్నారు. తాము అన్ని పరిశీలిస్తున్నామని, రేపు తాము అధికారంలోకి రాగానే అన్నింటికి బదులు తీర్చుకుంటామన్నారు.

జిల్లాలో శాంతిభద్రతలను కాపాడేందుకు తాము ప్రయత్నాలు చేస్తున్నామని సుమన్ అన్నారు. పదేళ్ల పాటు జిల్లా శాంతి భద్రతలతో ప్రశాంత వాతా వరణంలో ఉన్నదని, ఏడాది కాలంలోనే అంతా పోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించే ఆలోచన లేదని, నిర్బంధం, నియంతృత్వంపైనే ఎక్కువ శ్రద్ధ ఉన్నదని విమర్శించారు. విధ్వంసం మినహా వికాసం లేదని, జిల్లాలో విద్వేష పూరిత రాజకీయాలను మానుకోవాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు జిల్లా పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సుమన్ పిలుపునిచ్చారు. జిల్లా ఇన్‌చార్జీ తుల ఉమా మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ అభివృద్ధికి కృషి చేసిన మహనీయుడన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు ఆయన చేసిన పోరాటం మరిచిపోనిదన్నారు.

మిగతా 5వ పేజీలో

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



కస్తూర్బా విద్యాలయంలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

భీమారం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించి వంటశాల, ఆహార నిల్వలు, గదులు, పరిసరాలు, రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పోషక విలువల గల ఆహారాన్ని అందించాలని, శుద్ధమైన తాగు నీటిని ఇవ్వాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. అనంతరం సుంకరిపల్లి, భీమారం, ఆరేపల్లి, మద్దికల్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తోందన్నారు. కొనుగోలు చేసిన మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. తహసీల్దార్ సదానందం, ఏపీఎం త్రయంబకేశ్వర్, ఆర్‌ఐ స్రవంతి, పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన తహసీల్దార్

జన్నారం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మురిమడుగు ఉన్నత పాఠశాలను శుక్రవారం తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. రోజు నాణ్యమైన భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎంఈవో విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు రాజన్న, తిరుపతి, అంకుస్,సురేష్‌కుమార్,వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నల్ల వరిసాగు.. పోషకాలు బాగు

- సేంద్రియ విధానంలో పంటల ఉత్పత్తి
- నాగసముద్రంలో పది ఎకరాల్లో వివిధ రకాల సాగు



5 నాగసముద్రంలో సాగు చేస్తున్న కాలబాట నల్లవరి పంట

పులి పంజా



6

- పులి దాడిలో మహిళ మృతి
- భయం గుప్పిట్లో గ్రామాలు

SRKM COLLEGE OF B.Sc. NURSING
Vempally, Mancherial (TG)

ఆన్‌ఫిల్డ్ మేనేజ్‌మెంట్ కోటాలో అడ్మిషన్‌లు జరుగుచున్నవి.

అర్హత: NEET/EAPCET/INTER Bi.P.C

చివరి తేది: 30-11-2024

అర్హత కల్గిన వారు ఈ రోజు మ: 3-00గం॥ల లోపు కాలేజిలో సంప్రదించగలరు

హాస్టల్ సౌకర్యం కలదు.

పూర్తి వివరాలకు సంప్ర:
సెల్: 83745 85229, 98662 31292, 98665 09614

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ప్లాట్లు అమ్మబడును

★ పాత మంచిర్యాల పద్మావతి గార్డెన్ ముందు రోడ్, పద్మావతి కాలనీ వెనుక గల ప్లాట్స్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి: 9989310272

AJK-197321

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147

ఆంధ్రజ్యోతి



కార్ అండ్ బైక్ రేస్

నవంబర్ నెల కూపన్ నంబర్ - 3

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది నవంబర్ నెల మూడవ కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి నాలుగు నెలలు అయిన తర్వాత మొత్తం 12 కూపన్లను నాలుగు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి బిల్డింగ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ,
మానేర్ బైపాస్ రోడ్, తీగల వంతెన దగ్గర, కరీంనగర్.
సెల్ : 99854 11271, 99854 11274

శ్మశాన వాటిక విరాళాలు వాపస్ ఇవ్వాలి



శ్మశాన వాటిక పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు

మంచిర్యాల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల గోదావరి తీరంలో శ్మశాన వాటిక నిర్మాణం పేరుతో వసూలు చేసిన విరాళాలను తిరిగి ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావును ఉద్దేశించి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు వ్యాఖ్యానించారు. గోదావరి తీరంలో జరుగుతున్న శ్మశాన వాటిక నిర్మాణ పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ డిసెంబరు 7వ తేదీలోగా ఎవరి డబ్బులు వారికి తిరిగి చెల్లించాలన్నారు. శ్మశాన వాటిక నిర్మాణానికి పలువురి నుంచి సుమారు రూ.90 లక్షలు చందాలు వసూలు చేసి సంవత్సరాలు గడుస్తున్నాయన్నారు. వసూలు చేసిన డబ్బులతో శ్మశాన వాటిక నిర్మించలేని నాయకుడు తిరిగి వాటిని దాతలకు ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తున్నాడని నిలదీశారు.

డిసెంబరు 7వ తేదీలోపు డబ్బులు తిరిగి ఇవ్వక పోతే 8, 9 తేదీల్లో చందాలు వసూలు చేసిన వారితో పాటు మధ్యవర్తులుగా వ్యవహరించిన వారిపై దాతలు పోలీసులకు ఫిర్యాదు చేస్తారని హెచ్చరించారు. ఎన్ని శక్తులు అడ్డుకోవాలని చూసినా, మంచిర్యాల నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం ఆగదని తేల్చి చెప్పారు. రెండేళ్లలో 20 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న సందర్భంగా పది రోజులపాటు విజయో త్సవాలు జరుపుకుంటున్నామని, ఈ తరుణంలో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఏర్పాటు చేయడం సబబు కాదన్నారు. మంచిర్యాల, నస్పూర్ మున్సిపాలిటీల పరిధిలో పోలీస్, మున్సిపల్ శాఖల అనుమతి లేకుండా జెండాలు ఏర్పాటు చేసినందునే అధికారులు వాటిని తొలగించారని తెలిపారు. ఎమ్మెల్యే మార్కెట్ రోడ్డులో పర్యటిస్తూ రోడ్డు వెడల్పులో భాగంగా స్వచ్ఛందంగా నిర్మాణాలు తొలగిస్తున్న వ్యాపారులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు పాల్గొన్నారు.

యేడాది పాలనలో సంక్షేమానికి పెద్దపీట



మందమర్రిటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తమ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలో ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేశామని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి పేర్కొన్నారు. ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ గత ప్రభుత్వాలు సంక్షేమాన్ని విస్మరించాయని, రాష్ట్రాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీశాయన్నారు. బీఆర్ఎస్ పాలనలో కుంభ కోణాలే కానీ అభివృద్ధి జరగలేదన్నారు. నియోజకవర్గంలో వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించానన్నారు. ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని తెలిపారు. ప్రతిపక్షాలు పనిగట్టుకుని ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని, వాటిని ప్రజలు నమ్మరన్నారు. కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ వల్లనే రాష్ట్ర కల సాకారమైందన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు ప్రజాసేవకే వారి జీవితాలు అంకితం చేశారన్నారు.

న్యూస్ బాక్స్

2, 3 తేదీల్లో పత్తి కొనుగోళ్ళు నిలిపివేత

తాండూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలం రేపల్లెవాడ లోని శ్రీరామ జిన్నింగు మిల్లు, మహేశ్వరి కాటన్ మిల్లుల్లో డిసెంబరు 2, 3 తేదీల్లో పత్తి కొనుగోళ్ల జరగవని వ్యవ సాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శుక్ర వారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తి నిల్వలు ఎక్కువగా ఉన్నందున నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. 4వ తేదీ నుంచి యథావిధిగా కొనుగోళ్ల జరుగుతాయని తెలిపారు.

ఉద్యోగుల నిరసన


కోటపల్లి, నవంబరు 29 (ఆంధ్ర జ్యోతి): సమస్యలు పరిష్కరించాలని సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు శుక్ర వారం మండల విద్యావనరుల కేంద్రం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఎంఐఎస్‌లు, సీఆర్‌పీలు, పీటీఐలు పాల్గొన్నారు.

నేడు పాఠశాలల బంద్

బెల్లంపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గురుకులాల్లో, హాస్టళ్లల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్‌కు నిరసనగా శనివారం పాఠశాలల బంద్ చేపట్టామని, దీనిని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దాగం శ్రీకాంత్, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్‌లు పేర్కొన్నారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరుసగా ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించడంతోపాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. నాయకులు రవి, గణేష్ పాల్గొన్నారు.

చెన్నూర్ ఎమ్మెల్యే గౌ॥ శ్రీ వివేక్ వెంకటస్వామి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు









ఘనంగా కార్తీక దీపోత్సవం


కార్తీక దీపాలను వెలిగిస్తున్న మహిళలు

మందమర్రిటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మూడో జోన్ సీతారామాలయం ఆవరణలో శుక్రవారం రాత్రి కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించారు. శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. జీఎం దేవేందర్ దంపతులు హాజరయ్యారు. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మీఓదెలు, ఏరియా ఎస్ఈ జయప్రకాష్ దంపతులు, కేకే 5 గని రక్షణాధికారి రవికుమార్ దంపతులు, అసిస్టెంట్ మేనేజర్ జశ్వంత్ దంపతులు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ పాల్గొని పూజలు చేశారు.

క్రైం కార్నర్

ఉరి వేసుకుని సింగరేణి కార్మికుడి ఆత్మహత్య


ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

బెల్లంపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కన్నాలబస్తీకి చెందిన ఈరబత్తుల ప్రవీణ్‌కుమార్ (30) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రవీణ్‌కుమార్ శాంతిఖని గనిలో సింగరేణి కార్మికుడిగా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి కుటుంబీకులతో కలిసి భోజనం చేసిన అనంతరం గదిలోకి వెళ్లి పడుకున్నాడు. ఉదయం డ్యూటీ సమయం అవుతున్నా బయటకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు తలుపు తెరవడానికి ప్రయత్నించగా తీయకపోవడంతో పగులగొట్టి లోపలికి వెళ్లగా ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఫిబ్రవరిలో వివాహం కాగా కొద్ది రోజులకే మృతుడి భార్య వదిలేసి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురై ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మహిళపై దాడి కేసులో పలువురికి జైలుశిక్ష

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 29: కౌటాల పోలీసుస్టేషన్ పరిధిలోని ముత్యంపేట గ్రామానికి చెందిన మహిళపై మారణాయుధాలతో దాడి చేసిన కేసులో 14మందికి మూడేళ్ల జైలుశిక్ష, రూ.7వేల జరిమానా విధిస్తూ ఆసిఫాబాద్ అసిస్టెంట్ సెషన్స్ కోర్టు న్యాయాధికారి యువరాజ్ శుక్రవారం తీర్పు చెప్పారు. ఎస్పీ డీవీ శ్రీనివాస్‌రావు తెలిపిన వివరాల ప్రకారం గాదిరెడ్డి నాగమణి ఇంటి ఆవరణలో గల ఖాళీస్థలం గురించి 20ఏళ్లుగా కస్తూరి సత్యనారాయణతో గొడవలు జరుగుతున్నాయి. ఫిబ్రవరి5, 2021న నాగమణి ఇంట్లో ఎవరూ లేని సమయంలో కస్తూరి సత్యనారాయణతో పాటు మరో 13 మంది ఆమెపై మారణాయుధాలతో దాడిచేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించి కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. సాక్షులను విచారించిన అనంతరం నేరం రుజువుకావడంతో కస్తూరి సత్యనారాయణ తోపాటు మరో 13 మందికి ఒక్కొక్కరికి మూడేళ్ల జైలుశిక్షతోపాటు రూ.7వేల జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

ఇద్దరు వేటగాళ్ల రిమాండ్

కోటపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సర్వాయిపేట గ్రామానికి చెందిన తప్ప సురేష్, దుర్గం శంకర్ అనే ఇద్దరు వేటగాళ్లను శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి ఎం.లావణ్య తెలిపారు. ఈ నెల 15న అడవిలో విద్యుత్ తీగలు అమర్చి వేటకు ప్రయత్నించారన్నారు. వారిపై కేసు నమోదు చేసి చెన్నూరు కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి 12 రోజుల రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు. వీరిని లక్సెట్టిపేట సబ్ జైలుకు తరలించినట్లు తెలిపారు. ఫారెస్టు బీట్ అధికారి అనిల్‌కుమార్‌తో పాటు బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

హెడ్‌క్వార్టర్స్‌ను తనిఖీ చేసిన అడిషనల్ డీసీపీ

బెల్లంపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను శుక్రవారం అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు తనిఖీ చేశారు. ముందుగా సాయుధ దళ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్మ్‌డ్ రిజర్వ్ సాయుధ దళాలు ప్రదర్శించిన డ్రిల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్‌ను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బందికి సహాయంగా విధులు చేస్తున్నారన్నారు. ఏఆర్ ఏసీపీ సుందర్ రావు, ఆర్ఐ వామనమూర్తి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిస కావద్దు

బెల్లంపల్లిరూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): యువత, విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దని, క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని బెల్లంపల్లి ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నియంత్రణపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. మజీద్, గజెల్లి మోహన్, ప్రిన్సిపల్ అంజయ్య, పాల్గొన్నారు.

సత్వరమే గుర్తించి కుష్ఠువ్యాధిని నిర్మూలించాలి

గర్మిళ్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సత్వరమే గుర్తిస్తే కుష్ఠు వ్యాధిని నిర్మూలించగలమని ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ అన్నారు. శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఆరోగ్యపర్యవేక్షణ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబరు 2 నుంచి 15 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్తుల కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి ప్రతీ ఒక్కరిని పరిశీలించి మచ్చలు ఉన్న వారిని గుర్తించి ఆరోగ్యకేంద్రానికి పంపాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అనిత, ప్రోగ్రాం అధికారులు, సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జైలులోని నిరుపేద నిందితులకు బెయిల్ నిమిత్తం కేంద్రం ఆర్థిక సహాయం అందిస్తుందని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, లక్సెట్టిపేట సబ్ జైల్ జైలర్ తేజావత్ స్వామి, డీసీపీ భాస్కర్‌లతో కలిసి సమీక్షించారు. ఆర్థిక స్థోమత లేని అండర్ ట్రైల్ ప్రిసనర్స్ కోసం బెయిల్ నిమిత్తం కేంద్రం రూ. 40 వేల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు.

విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించాలి

నెన్నెల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. రూమ్ టూ రీడ్ ఇండియా ట్రస్ట్, యూఎస్ఏఐడీ సహకారంతో మైలారం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ లైబ్రరీని శుక్రవారం ప్రారంభించారు. ఎంఈవో మాట్లాడుతూ లైబ్రరీలో కథల పుస్తకాలు, పఠనా సామగ్రి అందుబాటులో ఉంటాయన్నారు. జిల్లా, మండల కోఆర్డినేటర్ మధు, రాము, సీఆర్పీలు, హెచ్ఎం దామోదర్ పాల్గొన్నారు.

కుక్కల నివారణకు చర్యలు

బెల్లంపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో కుక్కల నివారణకు చర్యలు తీసుకొంటున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత తెలిపారు. శుక్రవారం హనుమాన్ బస్తీలో కుక్కలను తరలించారు. ఆమె మాట్లాడుతూ కుక్కలను పట్టుకుని వాటికి కుటుంబ నియంత్రణ చేయడం కోసం మంచిర్యాలలోని ఏబీసీ సెంటర్‌కు తరలించామన్నారు. కౌన్సిలర్ గెల్లి రాజలింగు, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

అటవీ కార్మికుల రక్షణకు ప్రత్యేక చర్యలు

కోటపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): నీలగిరి ప్లాంటేషన్‌లో పని చేస్తున్న వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్‌కుమార్ అన్నారు. నీలగిరి ప్లాంటేషన్‌లో వైద్య ఆరోగ్య శాఖ, టీజీఎఫ్‌డీసీల ఆధ్వర్యంలో కార్మికులకు శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అధికారి అరుణశ్రీ పరీక్షలు చేసి మందులను అందజేశారు.

రోడ్డున్నా బస్సు సౌకర్యం కరువు

- ఏళ్లుగా ఇదే తంతు
- 50 గ్రామాలకు వెళ్లని ఆర్టీసీ బస్సులు
- ప్రైవేటును ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- పట్టించుకోని అధికారులు


గ్రామాల్లోని బీటీ రోడ్డు

కెరమెరి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ అధికారులు గ్రామాలకు రోడ్డున్నా బస్సు సౌకర్యం కల్పించడం లేదు. ఏళ్లుగా ఇదే తంతు కొనసాగుతోంది. సుమారు 50గ్రామాలకు బస్సు నడవక ప్రజలు, ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఆయా రూట్లలో బస్సు నడిపించడం ద్వారా ఆదాయం రాబట్టే అవకాశం ఉన్నా అధికారులు ఆదిశగా చర్యలు తీసుకోవడం లేదు. ఫలితంగా గ్రామస్థులు, స్థానికులు ఇతర పని నిమిత్తం ప్రైవేటు వాహనాలు, ఆటోల్లో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

ఆయా రూట్లలో బస్సులు నడిపితే ఆదాయం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయలతో రోడ్లు నిర్మిస్తున్నాయి. అయినా ఆర్టీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పల్లెల్లో బస్సులు కని పించడం లేదు. మండలంలోని కెరమెరి నుంచి అనార్‌పల్లి మీదుగా నార్నూర్ వరకు ఏడేళ్ల క్రితం రూ.2కోట్లతో అనార్‌పల్లి క్రాస్‌రోడ్డు నుంచి మలంగి వరకు 13కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మించారు. ఆ రూట్ వైపు సుమారు 27గ్రామాలు, లెండిగూడ వైపు7, ఇందాపూర్ వైపు 15 గ్రామాలు ఉన్నాయి.

ఆయా రహదారులపై ప్రతినిత్యం వందల సంఖ్యలో ప్రజలు కెరమెరి ఇతర గ్రామాలకు ప్రయాణం చేస్తుంటారు. ఈ రూట్లలో ఆర్టీసీ బస్సులు నడవడంతో ఆదాయం రాబట్టే అవకాశం ఉంది. దేవాపూర్, తుమ్మగూడ, బొగడగూడ, చిత్తగూడ, గోర్కాగూడ, లక్మాపూర్, మలంగి, పరందోలి, కోటా నారాయణగూడ, శంకర్‌లొద్ది, కెలి(కె), కెలి(బి), సాంగ్వీ, లేండిగూడ, ఇందాపూర్, ఉమ్రి, నాగల్‌గొంది, నీంగూడ, ఆగర్‌వాడతోపాటు మరో 26గ్రామాలు ప్రజలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. కాగా గతేడాది కొద్దినెలలు బస్సులు నడిపించిన ఆర్టీసీ తరువాత మానేసింది. బస్సులు నడపాలని, అధికారులను కోరుతున్నా స్పందించడం లేదని ఆయాప్రాంతాల గిరిజనులు పేర్కొంటున్నారు.



తీర్మానాలకే పరిమితం..

ప్రతి మండల సర్వసభ్య సమావేశాల్లో అన్నిరూట్ల వైపు బస్సు నడపించాలని తీర్మానాలు చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతోంది. ఉన్నతాధికారులను కలిసి ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు చేపట్టాలని గిరిజనులు, పలువురు కోరుతున్నారు.

చర్యలు చేపట్టాలి..:ధర్ము, నాగల్‌గొంది



బస్సు లేక ఆటోలే దిక్కవుతున్నాయి. ఆయా వాహనాలు ప్రయాణికులతో వెళ్తుండడంతో చాలా ఇబ్బంది పడుతున్నాం. అయినా వెళ్లక తప్పదు. ఆర్టీసీ అధికారులు బస్సు నడిపించేలా నాయకులు చర్యలు తీసుకోవాలి.

కనిపించిన పులి

పెంచికలపేట/బెజ్జూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ రేంజ్‌పరిధిలోని నజ్రుల్‌నగర్ గ్రామశివారులో మోర్లె లక్ష్మి (21) పై దాడిచేసి చంపేసిన పులి పెంచికలపేట రేంజ్‌పరిధిలోని అటవీప్రాంతంలోకి ప్రవేశించే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే అటవీశాఖాధి కారులు సరిహద్దు గ్రామాల్లో రైతులను అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పిస్తున్నారు. కాగా బెజ్జూరు మండలంలోని గొల్లదేవర అటవీప్రాంతంలో మండల కేంద్రానికి చెందిన రామగిరిశ్రీనివాస్ బెజ్జూరుకు ద్విచక్రవాహనంపై వస్తుండగా ప్రధాన రోడ్డును పులి దాటుతుండగా చూసినట్లు తెలిపాడు. భయాందోళనకు గురై వెనుతిరిగి వెళ్లినట్లు తెలిపాడు. ఈ విషయమై అటవీ అధికారులకు సమాచారం అందించారు.

గురుకుల పాఠశాలల తనిఖీ


వాంకిడిలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

ఆసిఫాబాద్‌రూరల్/వాంకిడి/సిర్పూర్(యు)/సిర్పూర్(టి)/బెజ్జూరు, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని, వివిధ మండలాల్లోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలను శుక్రవారం అధికారులు తనిఖీచేశారు. విద్యార్థుల మధ్యాహ్నభోజన పదార్థాలను, క్వాలిటీని పరిశీలించారు. అలాగే విద్యార్థుల మెస్‌లోని ప్రొవిజన్లను వాటి తయారీ తేదీలను క్వాలిటీని పరిశీలించారు. మరుగుదొడ్లు, బాత్రుముల శుభ్రతను, పరిశీలించారు అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఉపాధ్యాయులను వెంటనే స్థానిక జిల్లాలకు పంపించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శాంతికుమారి

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జీవోనెం.317 ద్వారా స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులను వెంటనే సొంతజిల్లాలకు పంపించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షురాలు శాంతికుమారి డిమాండ్‌చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఆమె మాట్లాడుతూ జీవో నెం.317ను తేవడం వల్ల వేలాది ఉద్యోగులు తమ స్థానికతను కోల్పోయారన్నారు. కార్యక్రమంలో ఆసంఘం సభ్యులు హేమంత్, రమేష్, ఊశన్న, సుభాష్, రవి, వర్ష, సమ్మయ్య, విఠోబా, సత్యనారాయణ, శివమణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక


ఎంపికైన వారితో ప్రిన్సిపాల్, కరస్పాండెంట్

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలో డిసెంబరు1న జరగనున్న రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఆసిఫాబాద్ పట్టణంలోని సెయింట్‌మేరీ హైస్కూల్ విద్యార్థులు నేహల్, వివాస్, ఆశీష్‌లు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ లిబిస్, కరస్పాండెంట్ సిస్టర్ అనిమాథ్యూ తెలిపారు. ఈసందర్భంగా పీడీ రాకేష్, పీఈటీ కిరణ్, ఉపాధ్యాయులు అర్చనకుమారి, బద్రి విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలకు..

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని ఆదర్శ పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన అండర్-14జిల్లా స్థాయి నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభకనబర్చిన 12మందిఉమ్మడిజిల్లా విద్యార్థులు డిసెంబరు6,7,8 తేదీల్లో కరీంనగర్ జిల్లాలో జరిగేపోటీలకు ఎంపికైనట్లు ఎస్‌జీఎఫ్ జిల్లాకార్యదర్శి వెంకటేశం తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహేశ్వర్, అలీబీన్ అహ్మద్, హరికృష్ణ, హరీష్, తిరుపతి, సౌందర్య, అంకిల, శోభారాణి, రాధారాణి తదితరులు పాల్గొన్నారు.


ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పీటీజీ బాలుర గురుకులంను తనిఖీ చేసిన కలెక్టర్

ఆసిఫాబాద్,నవంబరు,29(ఆంధ్రజ్యోతి):జిల్లా కేంద్రంలోని పీటీజీ బాలుర గురుకుల పాఠశాలను శుక్రవారం రాత్రి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఆకస్మికంగా తనిఖీ చేసారు. పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేకదృష్టి సారించాలని, మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు.

కోల్ ఇండియా స్థాయిలో రాణించాలి

రెబ్బెన: సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు ఏరియాలతో ప్రమేయం లేకుండా కోల్ ఇండియా స్థాయిలో రాణించి పతకాలు సాధించాలని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం 91వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో నిర్వహించిన నియర్ బై అథ్లెటిక్స్ పోటీలను ఆయన ప్రారంభించారు.

న్యూస్ బాక్స్

సంక్షేమ పథకాలపై కళాజాతా

కెరమెరి: మండలకేంద్రంతోపాటు మోడి గ్రామంలో శుక్రవారం సంక్షేమపథకాలపై సాంస్కృతిక కళాజాతాయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యారెంటీల అమలుతోపాటు రుణమాఫీతదితర పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

అర్హులైన వారిని నియమించాలి

వాంకిడి: జిల్లాలోని ఆయామండలాల్లోని కేజీబీవీల్లో అర్హులైన 4వతరగతి ఉద్యోగులను నియమించాలని శుక్రవారం డీవైఎఫ్ఐ, కేవీపీఎస్ నాయకులు అసిస్టెంట్ డైరెక్టర్ గమనియల్‌కు వినతిపత్రం అందజేశారు.

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టు

ఆసిఫాబాద్: పట్టణంలో శుక్రవారం తెల్లవారుజామున బీజేపీనాయకులను ముందస్తు అరెస్టుచేశారు. వాంకిడి ఆశ్రమ పాఠశాలలో ఫుడ్‌పాయిజన్‌తో విద్యార్థిని శైలజమృతికి నిరసనగా బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమానికి తరలివెళ్లకుండా నాయకులు మల్లికార్జున్‌యాదవ్, విశాల్, జయరాజ్‌ను అరెస్టు చేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

కెరమెరి: ఇటీవల ఆసిఫాబాద్ జిలా కేంద్రంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభకనర్చిన కెరమెరి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు షేక్‌సుల్తాన్ అహ్మద్ (సీనియర్, మొదటిబహుమతి), సాయినాథ్ (జూనియర్, మొదటిబహుమతి), దీపక్ నాయక్(సీనియర్, 3వబహుమతి)కు శుక్రవారం బహుమతులుప్రదానం చేశారు.

కార్తీక వనభోజనాలు

ఆసిఫాబాద్: ఆసిఫాబాద్ఆర్టీసీ డిపోలో కార్తీకవనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం రెండురోజుల పాటు సాగుతుంది. ఎండీసజ్జనర్ ఆదేశాల మేరకు వనభోజనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

సంస్మరణ సభను విజయవంతం చేయండి

బెజ్జూరు: వచ్చేనెల 1న ఉట్నూర్‌లో నిర్వహించే ఉయిక సంజీవ్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బక్కయ్య కోరారు.

పులి సంచారంపై అవగాహన

చింతలమానేపల్లి: పులిసంచారంపై మండలప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్ఎస్‌వో మోహన్ అన్నారు. శుక్రవారం మండలంలో చేను పనులకు వెళ్లే కూలీలకు, ప్రజలకు పులి సంచారం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు, సూచనలు అందజేశారు.

పశుగణన పకడ్బందీగా చేపట్టాలి

పెంచికలపేట: పశుగణనను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్‌సురేష్ అన్నారు. శుక్రవారం మండలంలో చేపడుతున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

చింతలమానేపల్లి: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్సై ఇస్లావత్ నరేష్ అన్నారు. మండలంలోని కేతిని గిరిజన ఆశ్రమబాలురపాఠశాల విద్యార్థులకు వాలీబాల్ కిట్ అందజేశారు.

144 సెక్షన్ అమలు

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ మండల పరిసర ప్రాంతాల్లో పులిసంచారం ఉన్నందున వ్యవసాయ, అటవీప్రాంతాలకు ఎవరూ వెళ్లరాదని, ఇందుకు 144సెక్షన్ అమలు చేసినట్టు తహసీల్దార్ కిరణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విజయవంతం చేయండి

సిర్పూర్(టి)/బెజ్జూరు/వాంకిడి: నేడు మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు పండుగను విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మన్ బాపు, ఓంప్రకాష్ పేర్కొన్నారు. శుక్రవారం కార్యాలయాల్లో నిర్వహించిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పెద్దసంఖ్యలో రైతులు తరలివెళ్లి విజయవంతం చేయాలని కోరారు. రైతు వేదికలో ప్రత్యేకప్రసారాన్ని రైతులు వీక్షించాలని వాంకిడి వ్యవసాయ విస్తరణఅధికారి రాజేశ్వర్ అన్నారు.



మైనింగ్ సిబ్బంది సంబరాలు



మిఠాయిలు తినిపించుకుంటున్న మైనింగ్ స్టాఫ్

శ్రీరాంపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొత్తగూడెంలో గురువారం జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో మైనింగ్‌సిబ్బంది అన్‌ఫిట్ అయితే సూటబుల్ జాబ్ ఇస్తామని సింగరేణి యాజమాన్యం హామీ ఇవ్వడంపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గనులపై శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచుకున్నారు. గతంలో తాము ఎన్నివిధాలా ఆందోళనలు చేసినా ఏ సంఘం కూడా స్పందించలేదని, ఏఐటీయూసీ ఒక్క మీటింగ్‌తోనే పరిష్కారం చూపించిందని సంతోషం వ్యక్తం చేశారు. సమావేశంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, మైనింగ్‌స్టాఫ్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి వంగరి రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల శ్రేయస్సు కోసమే చండీయాగం

కాసిపేట, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): కార్మికుల సంక్షేమం, రక్షణ, శ్రేయస్సు కోసం చండీయాగం నిర్వహించామని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం కాసిపేట1వగనిపై నిర్వహించిన మైసమ్మతల్లి 23వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన చండీయాగంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, కాసిపేట గనిపిట్‌సెక్రటరీ లక్ష్మీనారాయణ, కార్మికులు పాల్గొన్నారు.

సంస్థ అభివృద్ధికి సహకరించాలి

మందమర్రిటౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): సంస్థ అభివృద్ధికి కార్మిక సంఘాలు సహకరించాలని మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ తెలిపారు. శుక్రవారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాలులో గుర్తింపుసంఘంతో నిర్వహించిన స్ట్రక్చర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్పత్తి, ఉద్పాదకతలో కార్మికసంఘాల పాత్ర కీలకమైందన్నారు. కార్యక్రమంలో గుర్తింపుసంఘం బాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, దాగంమల్లేష్, రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

పెర్క్స్‌పై టాక్సు రద్దు చేసేలా చూడండి

మందమర్రిటౌన్, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి): కార్మికులకు పెర్క్స్‌పై ఇన్‌కమ్‌టాక్సు రద్దు చేసేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని, దీనికి సంబంధించి అసెంబ్లీలో తీర్మాణం చేసే విధంగా చొరవ చూపాలని రాష్ట్రప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డికి కనీసవేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ వినతిచేశారు. దీనిపై సానుకూలంగా స్పందించినట్లు జనక్ ప్రసాద్ తెలిపారు.

కార్మికుల ఆశలు వమ్ముచేస్తున్న గుర్తింపు సంఘం

శ్రీరాంపూర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ కార్మికుల ఆశలను వమ్ము చేస్తోందని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నర్సింహారావు అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్ట్రక్చరల్ సమావేశంలో సొంతింటి పథకం అమలు, పెర్క్స్‌పై ఆదాయపు పన్ను మినహాయింపు, మారుపేర్ల మార్పిడి, హాస్పిటల్, విద్యాసమస్యలపై ఎజెండా లేకుండానే సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరపడం అన్యాయమన్నారు. ఏఐటీయూసీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన 48 డిమాండ్లను సాధించాలని ఆయన డిమాండ్ చేశారు.

సింగరేణిలో ప్రజాపాలన సంబరాలు

- ముఖ్యమంత్రి సభకు వెయ్యి మంది ప్రతినిధులు

మందమర్రిటౌన్, నవంబర్ 29(ఆంధ్రజ్యోతి): సింగరేణిలో తమ ప్రభుత్వ ప్రజాపాలన సంబరాలను వైభవంగా నిర్వహిస్తామని ఐఎన్టీయూసీ కేంద్రకమిటీ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య, ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య తెలిపారు. శుక్రవారం వారు విలేక రులతో మాట్లాడుతూ తమప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రాన్ని ప్రగతిలో నడిపించడంతో పాటు సింగరేణి అభివృద్ధికి పెద్దపీట వేశారన్నారు.

కార్యక్రమాల విజయవంతానికి త్వరలోనే తమఅధినేత జనక్‌ప్రసాద్ కమిటీలు వేయనున్నట్లు తెలిపారు.

లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు రవాణా చేయాలి

శ్రీరాంపూర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ఉపరితల గనులనుంచి లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు రవాణా చేయాలని కార్పొరేట్ జనరల్ మేనేజర్(సీహెచ్‌పీ) తిరుమల్ రావు అన్నారు. ఏరియా ఇన్‌చార్జి మేనేజర్ టి శ్రీనివాస్‌తో కలిసి శుక్రవారం ఆయన శ్రీరాంపూర్ ఓసీపీ, సీహెచ్‌పీని పరిశీలించారు. బెల్టువద్ద పని చేస్తున్న ఉద్యోగులు రక్షణ పరికరాలు తప్పని సరిగా ధరించాలని సూచించారు. ఓసీపీ నుంచి ప్రతిరోజు 4రేకుల బొగ్గును, సీహెచ్‌పీ నుంచి 2 రేకుల బొగ్గును రవాణా చేయాలని ఆదేశించారు. అనంతరం ఉపరితల గనిలో నూతనంగా ఏర్పాటు చేసిన 3400 డ్రైవ్‌హెడ్ యంత్రం, సైజర్, సర్ఫేస్ బంకర్ల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేట్ డీజీఎం(సీహెచ్‌పీ)లు కేశవ్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ దీక్ష

3వ పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యేలు దివాకర్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ పదేళ్ళ పాలనలో రామరాజ్య పరిపాలన కొనసాగిందని, ఇవ్వాలా ఎలాంటి పరిపాలన సాగుతుందో చూస్తున్నామన్నారు. ఆనాడు పట్టుమని పది కేసులు కూడా నమోదు కాలే, కాని నేడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే తప్పుడు కేసులు పెరిగిపోయాయన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా పాలన సాగుతుందన్నారు. మాజీ ఎమ్మెల్యే చిన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందంటే వారి పాలన ఏ విధంగా ఉందో అర్థమవుతుం దన్నారు. దీక్ష దివస్ సందర్భంగా నస్పూర్, మంచిర్యాలలో డివైడర్ల మధ్య ఏర్పాటు చేసిన జెండాలు, తోరణాలను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మూడు నియోజకవర్గాలకు చెందిన కార్యకర్తల, నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యేలు

గర్మిళ్ల, (ఆంధ్రజ్యోతి): దీక్ష దివాస్ కార్యక్రమం సందర్భంగా శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వ హించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు నడిపెల్లి దివాకర్ రావు, దుర్గం చిన్నయ్య, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్, పట్టణాధ్యక్షుడు గాదె సత్యం, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు



ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మందమర్రి టౌన్, నవంబర్ 29 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించారు. విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు డా.రాజా రమేష్, జె రవిందర్‌లు మాట్లాడుతూ చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యమన్న అంబేద్కర్ స్ఫూర్తితో కేసీఆర్ పోరాటాలు చేశారని తెలిపారు. సమైఖ్య పాలనలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని తట్టుకోలేక రాష్ట్రం వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో దీక్ష చేపట్టాడన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో తిరోగమణ దిశలో రాష్ట్రం పయనిస్తుందని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరని, అన్ని వర్గాల ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. మార్కెట్ సెంటర్ నుంచి రాష్ట్రీయ రహదారి వరకు ర్యాలీ చేపట్టి నస్పూర్‌లో చేపట్టిన దీక్ష దివస్ కార్యక్రమానికి తరలివెళ్లారు. మేడిపల్లి సంపత్, తిరుపతితిరెడ్డి, అబ్బాస్, సదానందం, దాసరి రాయనర్సు, పూసాల ఓదెలు, పల్లె నర్సింహులు పాల్గొన్నారు.

నల్ల వరిసాగు పోషకాలు బాగు



- సేంద్రియ విధానంలో పంటల ఉత్పత్తి
- నాగసముద్రంలో పది ఎకరాల్లో వివిధ రకాల సాగు
- సేంద్రియ సాగుతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న మహిళా రైతు

దండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం సాగులో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. గతంలో నాగు వేయక వెదజల్లేవారు. పరిస్థితులు మారి కొన్నేళ్లుగా వరినాట్లు వేస్తున్నారు. మళ్లీ రైతులు వెద సాగు చేపట్టారు. హైబ్రిడ్ వంగడాలకు బదులుగా ఔషధ గుణాలుండే దేశవాళీ వంగడాల సాగుకు శ్రీకారం చుట్టారు... సంప్రదాయ, రసాయన రహిత పంటల సాగుపై కొందరు రైతులు ఆసక్తి చూపుతున్నారు.

దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన నందుర్క సుగుణ- నారాయణ దంపతులు నల్ల, ఎర్ర బియ్యం సేంద్రియ పద్ధతిలో సాగు చేస్తున్నారు. మూడు ఆవుల ద్వారా పేడ, మూత్రం సేకరిస్తూ ఘన ద్రవ జీవామృతాలను తయారు చేస్తున్నారు. ఐదెకరాల్లో రెండున్నర ఎకరాలలో కాలబాట్, కాలబట్టి అనే నల్ల ధాన్యంతోపాటు రెడ్ జాస్మిన్, నవార, సన్నజాజులు, రత్నచోడి, నారాయణ కామిని, దడ్డిగా, పసిడి, సిరిసన్నాలు, మాలసుందరి అనే 10 రకాల వరిసాగు చేస్తున్నారు. కాలబట్టి, కాల్‌బాట్ అనే నల్లరంగు ధాన్యం ప్రాధాన్యం కల్గినవి. ఈ బియ్యానికి మార్కెటులో కిలోకు రూ.250 నుంచి 300 వరకు ధర పలుకుతుండగా స్థానికులకు రూ.150కే కిలో చొప్పున విక్రయిస్తున్నారు. వీరి ముగ్గురు కుమారుల్లో మురళి అమెరికాలో ఉండగా పవన్‌కళ్యాణ్, ప్రశాంత్‌లు తల్లిదండ్రులకు సహాయ పడుతున్నారు.



కేంద్ర వ్యవసాయ మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న రైతు సుగుణ (ఫైల్)

తక్కువ పెట్టుబడి.. అధిక దిగుబడి

క్రిమిసంహారక మందులకు సాగు భూములు అలవాటు పడడంతో సేంద్రియ సాగుతో మొదటి సారి దిగుబడి తక్కువ వచ్చింది. మరుసటి ఏడాది ఎకరం భూమిలో సాగు చేయగా 23 బస్తాలు రాగా, వానాకాలం సీజన్‌లో ఎకరాన్నరలో సాగు చేయగా 45 బస్తాలు ధాన్యం దిగుబడి వచ్చింది. అప్పటి కలెక్టర్ భారతీ హోళీకేరి, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, దండేపల్లి ఏవో అంజిత్‌కుమార్ సందర్శించి సేంద్రియ ద్వారా దేశీయ వంగడాల సాగును పరిశీలించి అభినందించారు.

సేంద్రియ పద్ధతిలో సాగు ఇలా

రసాయనాలకు బదులుగా జీవామృతం, ఘన మృతాలు కోసం దేశవాళీ ఆవులను పెంచుతున్నారు. పేడ, మూత్రం సేకరిస్తున్నారు. 15 లీటర్ల ఆవుపేడ, 2కిలోల బెల్లం, శనిగపిండి, 5కిలోల మట్టిని మూడు రోజులు నానబెట్టి బాగా కలిపి పంటపై పిచికారి చేయాలని సూచిస్తున్నారు. ఇలా రెండు నుంచి మూడు సార్లు పంటలకు పిచికారి చేస్తే చీడపీడల పై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు.

రైతు సుగుణ అందుకున్న పురస్కారాలు

సేంద్రియ సాగుతో వివిధ రకాల వరి సాగు చేపట్టడంతో సుగుణ పలు అవార్డులు అందుకున్నారు. కలెక్టర్ భారతి హోళీకేరి వీరి క్షేత్రాన్ని పరిశీలించి 2021 గణతంత్ర దినోత్సవంలో జిల్లా ఉత్తమ రైతు అవార్డును అందజేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా 2022లో రాష్ట్రస్థాయి ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌లోని భారతీయ వరి పరిశోధన కేంద్రంలో 2022 అక్టోబర్‌లో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డు అందుకున్నారు. ఏరువాక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 23-12-2022లో హైదరాబాద్‌లో రాజేంద్రనగర్ విశ్వవిద్యాలయం నుంచి పురస్కారం పొందారు. భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, ఢిల్లీలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కైలాష్ చౌదరీ చేతుల మీదుగా 2023 మార్చి 3న అవార్డు అందుకున్నారు.

పలు వంగడాలు.. పోషకాలు

నల్ల బియ్యంలో విటమిన్ బి, ఈతోపాటు నియాసిన్, ఐరన్, జింక్, మెగ్నీషియంలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. ఊబకాయాన్ని తగ్గించడంతోపాటు క్యాన్సర్, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని, కాలబట్, కాలబట్టి రెండు రకాల నల్ల బియ్యం యాంటి ఆక్సిడెంటుగా పనిచేస్తాయని పేర్కొన్నారు. అలాగే ఎర్ర బియ్యం చక్కెర వ్యాధిని నియంత్రిస్తుంది. బియ్యం నుంచి కూడా మొలకలు వస్తాయి. ఇవి నరాల బలహీనతకు తోడ్పడుతాయని చెబుతున్నారు.రత్నచూడి సైనికులకు ఆహారంగా ఇచ్చే మరో దేశీయ వరి వంగడం. బియ్యం తెల్లగా సన్నగా ఉంటాయి. కండ పుష్టికి శరీర సమతుల్యతకు, రోగ నిరోధక శక్తి పెంపునకు అనువైనదని పేర్కొన్నారు. నారాయణ కామిని సన్నజాజుల ఈ వంగడాలు తెల్లగా పొడవుగా ఉంటాయి. అధిక పోషకాలు, పీచు పదార్థాలు కేలరీలు తక్కువగా ఉంటాయని తెలిపారు.



పసిడి వైట్ రైస్



నారాయణ కామిని



సన్న జాజులు



సరి సన్నాలు





జీవామృతం తయారు చేస్తున్న సుగుణ, ఘన జీవామృతం తయారు చేస్తున్న పవన్‌కల్యాణ్

న్యూస్ బాక్స్

ఫుడ్ ఫెస్టివల్

గర్మిళ్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల లక్ష్మీనగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ప్రిన్సిపాల్ ఆయూబ్ మాట్లాడుతూ వివిధ ఆహార పదార్థాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను తెలియజేయడానికి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించామని తెలిపారు. అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అరవింద్, కోఆర్డినేటర్‌లు నాగరాజు, జయశ్రీ, రోజారాణి, ప్రియాంక, కృష్ణవేణి పాల్గొన్నారు.

వ్యాధి నివారణ టీకాలు

హాజీపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలో బుద్దిపల్లి, హాజీపూర్ గ్రామాల్లో శుక్రవారం మేకలు, గొర్రెలకు ఉచితంగా పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలను వేశామని మండల పశువైద్యాధికారి శాంతిరేఖ తెలిపారు. బుద్దిపల్లిలో 680 గొర్రెలు, హాజీపూర్‌లో 380 మేకలకు టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమం డిసెంబరు 11 వరకు కొనసాగుతుందన్నారు.

భగవద్గీత పారాయణం

గర్మిళ్ల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): భగవద్గీత అధ్యయన మండలి ఆధ్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మీ-శంకర్ దంపతుల నివాసంలో భగవద్గీత పారాయణం నిర్వహించారు. భగవద్గీతతో ఎంతో మంది జ్ఞానోదయం పొందారని మండలి యోగా సాధకుడు కృష్ణారెడ్డి తెలిపారు. భగవద్గీత పారాయణం పిల్లలకు నేర్పించాలని తెలిపారు. డాక్టర్‌లు సుగుణాకర్‌రెడ్డి, కృష్ణకిరణ్, న్యాయవాది నటీశ్వర్, హరీష్, శ్రీనివాస్, సత్యం, పాల్గొన్నారు.

విదేశీ విద్యా పథకానికి దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): విదేశీ విద్యా పథకానికి అర్హత గల మైనార్టీ విద్యార్థులు (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు) ముఖ్యమంత్రి విదేశీ విద్యా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. 2024 విద్యా సంవత్సరానికి గాను పోస్టు గ్రాడ్యుయేట్, డాక్టోరల్ కోర్సులు చదివేందుకు డిసెంబరు 1 నుంచి 31లోగా ఆన్‌లైన్‌లో www.telanganaepass.cgg.gov.in దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

బీసీ కుల గణన కోసం దేశ వ్యాప్త ఉద్యమం

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : బీసీ కుల గణన కోసం దేశ వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడుతామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు నిర్వహించిన బీసీ కుల గణన చైతన్య యాత్ర ముగింపు సభను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఫంక్షన్‌హాలులో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమగ్ర కుల గణన నిర్వహించి బీసీల లెక్కలు తేల్చాలని మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటం నేడు తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేతో ఫలప్రదమైందన్నారు. బీసీ కులగణన చారిత్రాత్మకమైన అంశమన్నారు. బీసీల లెక్కలు తేలాక జనాభా దామాషా ప్రకారం బీసీల రిజర్వేషన్ తేలుతుందన్నారు. బీసీ కుల గణనను అడ్డుకోవాలని చూసిన కొన్ని శక్తులు ప్రయత్నాలు ఫలించలేదన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీసీ కులగణన చేపట్టాలని పిలుపునివ్వడంతోనే రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని, బీసీలంతా ఏకతాటిపై ఉన్నట్లుగా భావించవచ్చని ఈ విజయాలతో తేలిపోయిందన్నారు. రానున్న ఎన్నికల్లో రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగి బీసీల ఐక్యతను ప్రదర్శిస్తామన్నారు. రాష్ట్రంలో కులాల తోనే రాజకీయాలు నడుస్తున్నాయని, ఒకరి తర్వాత ఒకరు పాలన సాగిస్తూ బీసీ, ఎస్సీలకు అవకాశం లేకుండా చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీసీలందరు మేల్కొని జాగృతం కావాలన్నారు. రాష్ట్రంలో 1కోటి 17లక్షల36వేల కుటుంబాలకు కుల గణన స్టిక్కర్ వేశారని, 56 సంచార కులాలకు స్టిక్కరింగ్, సర్వే ఫారాలు నింపలేదని, వారికిఇండ్లు లేవని అధికారులు కారణం చెప్పడం సరికాదన్నారు. వారు ఉంటున్న చోట సర్వే నిర్వహించాలని పేర్కొన్నారు. 2028 ఎన్నికల్లో 60 మంది బీసీ ఎమ్మెల్యేలు, 9 మంది ఎంపీ స్థానాల్లో బీసీలు బరిలో ఉండి రాజ్యాధికారం చేజిక్కించుకోవాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కులకచర్ల శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సంఘం అధ్యక్షుడు విక్రమ్‌గౌడ్, గణేష్‌చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నీలకంటేశ్వర్‌గౌడ్, జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్‌గౌడ్, రాంశెట్టిన నరేందర్, వెంకటేష్, శంకర్, రాజన్న, రాజన్న యాదవ్, నరెడ్ల శ్రీనివాస్, రమేష్, రంజిత్‌గౌడ్, రవియాదవ్, పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న బీసీ సంక్షేమ సంఘం నాయకులు

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



ఎంపికైన ఆరాధ్య

గర్మిళ్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని శ్రీచైతన్య పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఆడె ఆరాధ్య స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14 బ్యాడ్మింటన్ సింగిల్స్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైందని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ ఫణిరాజా తెలిపారు. మెదక్‌లో ఈనెల 26 నుంచి 28వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైందని తెలిపారు. విద్యార్థిని డీఈవో యాదయ్య ప్రిన్సిపాల్ అభినందించారు.

జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక



మణికంఠతో ప్రిన్సిపాల్, పీడీ

కాసిపేట, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థి మారినేని మణికంఠ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శంకర్ శుక్రవారం తెలిపారు. ఇటీవల జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పీడీ బాబురావు, అధ్యాపకులు అభినందించారు.

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు కాసిపేట జూనియర్ కాలేజీ విద్యార్థి శంకర్‌గౌడ్ ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ బాబురావు శుక్రవారం తెలిపారు. ఈ నెల 25 నుంచి 27 వరకు హహబూబ్‌నగర్‌లో జరిగిన అండర్ 19 రాష్ట్రస్థాయి పోటీల్లో ఉమ్మడి జిల్లా జట్టుకు శంకర్ కెప్టెన్‌గా వ్యవహరించి విజయం సాధించాడు. డిసెంబరులో మణిపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాడని తెలిపారు. శంకర్‌గౌడ్‌ను ప్రిన్సిపాల్ శంకర్, అధ్యాపకులు అభినందించారు.

క్రికెట్ కిట్ల పంపిణీ

జైపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ ఆర్థిక సహాయంతో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం క్రికెట్ కిట్‌లను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్యాంసుందర్ పేర్కొన్నారు. విద్యార్థులకు క్రికెట్ కిట్ కావాలని తెలపడంతో స్పందించిన ఎంపీ రూ.14 వేల విలువ గల కిట్‌లను పంపించినట్లు తెలిపారు. పీఈటీ గోపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జన్నారం, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జన్నారంలోని స్టేట్ ఎక్స్‌లెన్స్ పాఠశాల విద్యార్థులు ఎర్రం అశ్రిత్, సుదైనా అజ్మీన్, షేక్ జైద్‌లు రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల చైర్మన్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్యామ్‌లాల్‌లు శుక్రవారం తెలిపారు. ఈ నెల 28న జరిగే జిల్లా స్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. డిసెంబరు 14, 15, 16 తేదీల్లో ఆదిలాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

వ్యాసెక్టమీ ఆపరేషన్‌లు

గర్మిళ్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం 12 మందికి వ్యాసెక్టమీ ఆపరేషన్‌లు నిర్వహించినట్లు డీఎంహెచ్‌వో హరీష్‌రాజ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ జరిగిన ఐదు నిమిషాల్లో పనులు చేసుకోవచ్చని తెలిపారు. డాక్టర్ కృపాబాయి, ప్రోగ్రాం ఆఫీసర్ రవీంద్రప్రసాద్, వైద్యులు కాంతారావు, దామోదర్, రాజేశ్వర్, స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ అధ్యక్షుల నియామకం

కోటపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి) : మండల బీజేపీ యూత్ అధ్యక్షులను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాపనపల్లి అధ్యక్షుడిగా ఆరే మల్లయ్య, బబ్బెరచిలక అధ్యక్షుడిగా పిల్లి సంతోష్, రొయ్యలపల్లి సతీష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పురుషోత్తం, మంత్రి రామయ్య, పున్నం చంద్, లక్ష్మణ్, పాల్గొన్నారు.

గెలుపొందిన దివ్యాంగులు

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైద్రాబాద్‌లో రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో జిల్లాకు చెందిన వికలాంగులు బహుమతులు గెలుచుకున్నారు. పాయిరాల రాకేష్ క్యారంలో మొదటి బహుమతి గెలుచుకుని వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ శైలజ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్ల పరిశీలన

గర్మిళ్ల, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాలలోని ట్రినిటి పాఠశాలలో శని, ఆదివారాల్లో జరిగే వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాట్లను శుక్రవారం డీఈవో యాదయ్య పరిశీలించారు. ఉపాధ్యాయులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు భోజన వసతి, ప్రాజెక్టు ప్రదర్శన రూముల వారీగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా సైన్స్ అధి కారి మధుబాబు, సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణమూర్తి, పాఠశాల డైరెక్టర్ థామస్, పాల్గొన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి మద్దతు ధర పొందాలి



చింతపల్లిలో కొనుగోలు కేంద్రంలో ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని అదనపు కలెక్టర్ మోతీలాల్ సూచించారు. చింతపల్లి, నెల్కివెంకటాపూర్ గ్రామాల్లోని కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సి బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. సన్నరకం ధాన్యానికి మద్దతు ధరతోపాటు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్‌లలో నమోదు చేయాలని సూచించారు. కేంద్రాలలో నీడ, తాగునీరు, గన్నిసంచులు, టార్పాలిన్లు కవర్స్‌ను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. డీపీఎం వేణుగోపాల్, ఐకేపీ ఏపీఎం భూపతి బ్రహ్మయ్య, సీసీలు, వీవోఏలు, గ్రామైఖ్య సంఘాల లీడర్లు, పాల్గొన్నారు.

నెన్నెల, (ఆంధ్రజ్యోతి): రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని భీమిని ఏడీఏ సురేఖ అన్నారు. మన్నెగూడం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆమె సందర్శించారు. సన్నరకం ధాన్యానికి రూ.500లు బోనస్ ఇస్తున్నామన్నారు. పొలం మొత్తం ఎండిన తర్వాతనే కోయాలని, కల్లాల్లోనే ధాన్యం ఆరబెట్టుకొని సెంటర్లకు తీసుకురావాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు కొనుగోలు పత్రాలు అందజేయాలని సూచించారు. ఓపీఎంఎస్ ట్యాబ్‌లో వివరాలు నమోదు చేసిన 48 గంటల్లో ధాన్యం డబ్బులు జమచేస్తామన్నారు. ఏఈవో రామ్‌చందర్, సెంటర్ ఇన్‌చార్జీ తిరుపతి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

జైపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార సంఘం ఇన్‌స్పెక్టర్ పుష్పలత పేర్కొన్నారు. మిట్టపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని, సన్నరకం వడ్లకు రూ. 500 బోనస్ ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పీఏసీఎస్ సీఈవో అర్జున్, కేంద్రం ఇన్‌చార్జీ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

చెన్నూరు, (ఆంధ్రజ్యోతి): పొన్నారంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సెక్రెటరీ రత్న లక్ష్మీనారాయణరెడ్డి, ఏవో యామిని ప్రారంభించారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలన్నారు.


గూడెంలో భక్తుల రద్దీ



స్వామి ప్రధానలయంలోని వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

దండేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): గూడెం సత్యనారాయణస్వామి ఆలయంలో కార్తీకమాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని భక్తులతో రద్దీ నెలకొంది. భక్తులు ఉదయం నుంచే వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. గోదావరినదిలో పుణ్య స్నానాలు ఆచరించి నదిలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయానికి చేరుకొని సత్యదేవున్ని దర్శించుకొని భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. 340మంది భక్తులు కుటుంబ సమేతంగా స్వామి వ్రతాలను ఆచరించారు. అనంతరం మహిళలు ఆలయంలోని రావి చెట్టు, ప్రధానలయ ఎదుట ఉసిరి కాయలపై కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయం వద్ద అన్ని వసతులు కల్పించినట్లు ఈవో సంకటాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

క్వారీలో ట్రెక్కింగ్



అడవిలో ట్రెక్కింగ్ చేస్తున్న దృశ్యం

హాజీపూర్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): ఎంసీసీ క్వారీ పిక్నిక్ స్పాట్ నుంచి వూట వాగు వరకు శుక్రవారం యూత్ హాస్టల్స్ అసోసియేషన్, అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ట్రెక్కింగ్ నిర్వహించారు. ఇందులో 24 మంది వైద్యులతోపాటు వారి కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఎఫ్‌ఆర్‌వో సుభాష్ జెండా ఊపి ట్రెక్కింగ్‌ను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ డిసెంబరు 4 నుంచి ఫారెస్టు సఫారీ ప్రారంభిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫారెస్టు అధికారులు పాల్గొన్నారు.



పులి పంజా





అటవీ శాఖ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు



మృతి చెందిన లక్ష్మి(ఫైల్)

- పులి దాడిలో మహిళ మృతి
- భయం గుప్పిట్లో గ్రామాలు
- పత్తి ఏరేందుకు జంకుతున్న కూలీలు
- వరుస దాడులతో భీతిల్లుతున్న ప్రజలు

కాగజ్‌నగర్/కాగజ్‌నగర్ టౌన్, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పెద్దపులుల దాడులతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. వరుసగా పశువులు, మనుషుల ప్రాణాలు పోతున్నాయి. జిల్లాలో నిన్నటివరకు వాంకిడిలో పులి కన్పించినట్టు ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా కాగజ్‌నగర్ మండలంలోని నజ్రూల్‌నగర్‌లో శుక్రవారం ఉదయం చేనులో పత్తి ఏరుతున్న మోహర్లే లక్ష్మి(22)పై పులిదాడి చేసింది. గమనించిన తోటి కూలీలు ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందింది. వివరాల్లోకి వెళితే.. మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన మోహర్లె లక్ష్మి ఎప్పటిలాగే తోటి మహిళలతో కలిసి పత్తి ఏరడానికి వెళ్లింది. మహిళలంతా సంబరంగా చేనులోకి దిగి పత్తి ఏరుతున్న కొద్దిసేటికే అప్పటికే మాటు వేసి ఉన్న పులి లక్ష్మిపై ఒక్కసారిగా దాడి చేసింది. గమనించిన తోటి కూలీలు కేకలు వేయటంతో పులి లక్ష్మిని వదిలేసి పొలాల్లోకి పారిపోయింది. ఈ విషయాన్ని గ్రామస్థులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం లక్ష్మిని వెంటనే చికిత్స నిమిత్తం కాగజ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందింది.

మూడు రోజుల క్రితం పెంచికలపేటలో కనిపించిన పులి..

మూడు రోజుల క్రితం పెంచికల్‌పేట మండలం కొండపల్లి, జైహింద్‌పూర్ గ్రామాల్లో పులి కన్పించినట్టు డప్పు చాటింపు కూడా చేశారు. బెజ్జూరు, పెంచికల్‌పేట మండలాల్లో పులి సంచారం ఉన్నట్టు అధికారులు ప్రకటించారు. కాగా, శుక్రవారం కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్ క్యాంపు 6, 11 మధ్యలో గల పత్తి పొలంలో పని చేస్తున్న లక్ష్మి(22) అనే మహిళపై దాడి చేసి చంపేసింది. 2020 సంవత్సరంలో దహెగాం చేపల వేటకు వెళ్లిన విగ్నేష్(23)ను దాడి చంపేసిన సంఘటన ఒక్కసారిగా సంచలనం రేకెత్తింది. ఈ సంఘటన మరువక ముందే మళ్లీ పది రోజుల్లోనే నవంబరు 29న పెంచికల్‌పేట కొండపల్లిలో పత్తి ఏరుతున్న పసుల నిర్మలపై దాడి చేసి చంపేసింది. సరిగ్గా నాలుగేళ్ల తర్వాత మళ్లీ పులిదాడి చేయటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

అటవీశాఖ అధికారుల తీరుపై మండిపాటు..

అటవీశాఖ అధికారులు ఆశించిన మేర గ్రామాల్లో అవగాహన కల్పించక పోవటం, ట్రాకర్స్ పక్కాగా సమాచారం చేయక పోవటం కారణాలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని గ్రామస్థులు అటవీశాఖ అధికారుల తీరుపై మండిపడుతున్నారు. సంతానోత్పత్తి కోసం మగ పులి ఆడ పులి కోసం వస్తున్నట్టు, ఇలాంటి పరిస్థితుల్లో ఎదురువుతున్న వారిపై దాడి చేస్తోందని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. శుక్రవారం లక్ష్మిపై దాడి చేసిన తర్వాత ఏకంగా పక్కనే పక్కనే ఉన్న 9వనెంబరు క్యాంపులో ఉన్న ఆవుపై దాడిచేసి చంపేసింది. ఒకేరోజు పులి విరుచుక పడటం ఇప్పుడు అందరిలోను భయాందోళన రేకెస్తోంది. పత్తి ఏరేందుకు తాము వెళ్లమని కూలీలు ఖరాఖండిగా చెప్పుతున్నారు. కాగా అటవీశాఖ అధికారులు కూడా పులి దాడులు చేసినప్పుడే హడావుడి సృష్టించి ఆపై వదిలేస్తున్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్‌కు పులి ఎక్కడి నుంచి వచ్చింది..? మహారాష్ట్ర నుంచి వస్తే ఈ ప్రాంతానికి వచ్చే సమయంలో పులి కదలికలపై ఎందుకు ట్రాక్ చేయలేకపోయారు...? పులి ఉన్న ప్రాంతం వైపు కూలీలను పోనీయకుండా ఎందుకు తగిన చర్యలు చేపట్టలేదు..? అనే ప్రశ్నలు ఇప్పుడు సర్వత్రా చర్చకు తెరలేపుతున్నాయి.

మృతదేహంతో ధర్నా..

అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిండుప్రాణం పోయిందని గ్రామస్థులు, స్థానిక బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, జడ్పీ మాజీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సభ్యుడు పాల్వాయి సుధాకర్ రావు అటవీశాఖ కార్యాలయం ఎదుట మృతదేహంతో ధర్నాకు దిగారు. తమకు వెంటనే న్యాయం చేయాలని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా లక్ష్మి కుటుంబానికి రూ.20లక్షల ఎక్స్‌గ్రేషియా, ఐదు ఎకరాల భూమి, ఇంటిలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని పట్టుబట్టారు. ధర్నా విషయం తెలుసుకున్న పులుల సంరక్షణాధికారి శాంతారాం, జిల్లాఅటవీశాఖ అధి కారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్, ఎస్పీ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ లక్ష్మి కుటుంబసభ్యుల డిమాండ్లు నెరవేరుస్తామన్నారు. వారు కోరిన విధంగా రూ.20లక్షలు ఇస్తామని, ఇంటిలో ఒకరికి ఉద్యోగం. ఐదెకరాల భూమి ఇస్తామని హామీ ఇవ్వటంతో ఆందోళన విరమించారు. లక్ష్మికి ఏడాదిన్నర క్రితమే కాగజ్‌నగర్ మండలం గన్నారం గ్రామానికి చెందిన వాసుదేవ్‌తో వివాహం జరిగింది.

కళ్లముందే చంపేసింది..



ఉదయం పూట పత్తి ఏరేందుకు నజ్రూల్‌నగర్‌కు వెళ్లాం. పత్తి దూర దూరంగా ఏరుతున్నాం. లక్ష్మి వంగి పత్తి ఏరుతుండగా వెనుకనుంచి ఒక్కసారి పులి పంజా వేసి మెడను పట్టుకుంది. అంతే అప్పటికే అంతా పులి పులి అంటూ గట్టిగా కేకలు వేశాం. మా కేకలు విని పులి పొలంలోకి పారి పోయింది. లక్ష్మిని ఎత్తుకొని వెంటనే కొద్దిదూరం తెచ్చాం. కొన ఊపిరితో ఉన్న లక్ష్మి కళ్లముందే చని పోయింది.

-పోశక్క, గన్నారం

పది నిమిషాల్లోనే జరిగిపోయింది..



పత్తి ఏరేందుకు ఉదయం పూటనే నజ్రూల్‌నగర్ క్యాంపునకు వచ్చాం. పొలంలో పత్తి ఏరుతుండగా పది నిమిషాల్లోనే పులి వెనుక నుంచి వచ్చి తమతో వచ్చిన లక్ష్మి మెడ పట్టింది. మేమంతా గట్టిగా కేకలు వేశాం. దీంతో పులి లక్ష్మిని వదిలి అడవిలోకి పోయింది. భయపడ్డాం. లక్ష్మికి తీవ్రగాయాలయ్యాయి. అధిక రక్తస్రావం అయింది. వెంటనే తాము తెంపిన పత్తిని రక్తం కారకుండా పెట్టినప్పటికీ ప్రాణం దక్కలేదు. ఇప్పుడు పత్తి ఏరాలంటే భయం వేస్తోంది.

-రోజా, గన్నారం

ముగిసిన వైజ్ఞానిక ప్రదర్శన



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు, డీఈవో

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): జిల్లాకేంద్రంలోని సెయింట్ మేరీ ఉన్నతపాఠశాలలో రెండురోజులుగా జరుగుతున్న జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ మనాక్-52 బాలలవైజ్ఞానికప్రదర్శన శుక్రవారం ముగిసింది. మొత్తం358 ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించగా రాష్ట్రస్థాయికి 31ప్రదర్శనలు ఎంపికైనట్లు జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి డీఈవో యాదయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఏ రంగాల్లో రాణిస్తారో ఆయారంగాల్లో రాణించేలా కృషిచేయాలన్నారు. విద్యార్థుల్లో వైజ్ఞానికతను వెలికితీయడానికి ప్రదర్శనలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. జిల్లాలో రెండు రోజులపాటు వైజ్ఞానికప్రదర్శనలు నిర్వహించడానికి తోడ్పాటు అందించిన ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ప్రిన్సిపాల్ త్రిష్యమ్మ, డీఈవో ప్రభాకర్, ఎఫ్ఏవోదేవాజీ, ఏసీజీఈ ఉదయ్‌బాబు, ఎంఈఓ సుభాష్, ఏసీఎంఓ ఉద్ధవ్, ధర్మపురి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దు



ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

రెబ్బెన, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని అడిషన్ కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శుక్రవారం రెబ్బెన మండలంలోని ఇందిరానగర్ వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ధాన్యం తిప్పి పంపిరాదన్నారు. రైతులకు సకాలంలో గోనే సంచులు అందించి ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. కాంట వద్ద ఎటువంటి మోసాలకు పాల్పడకూడదన్నారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో కులగణననమోదును పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో భిక్షపతిగౌడ్, తహసిల్దార్ రాంమోహన్ రావు, ఎంపీడీఓ శంకరమ్మ పాల్గొన్నారు.

హామీ అమలు చేయాలని నిరాహార దీక్ష

సిర్పూర్(టి), నవంబరు 29(ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి సమగ్రశిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తమకు ఇచ్చిన హామీమేరకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి అన్ని బెనిఫిట్స్ వర్తింపజేయాలని కోరారు.కార్యక్రమంలో సీఆర్పీలు, కేజీబీవీప్రత్యేకాధికారులు ఉన్నారు.



నిరాహార దీక్షలో ఉద్యోగులు

విద్యార్థిని మృతిని రాజకీయం చేయొద్దు

జైనూర్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): వాంకిడి ఆశ్రమపాఠశాల విద్యార్థిని శైలజ మృతిని రాజకీయం చేయవద్దని జీసీసీ రాష్ట్ర సహకార సంస్థ చైర్మన్ కోట్నాకతిరుపతి అన్నారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. విద్యార్థిని శైలజ కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఆదశలో ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందన్నారు. ఆదిలాబాద్ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఆత్రంసుగుణ మాట్లాడుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10నుంచి 15కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, అబ్దుల్ ముకీద్, మాజీ ఎంపీటీసీ రాథోడ్‌రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

వాంకిడి/కౌటాల, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మధ్యాహ్నబోజన కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదలచేయాలని శుక్రవారం మధ్యాహ్నబోజన కార్మికులు ఎంఆర్సీ కార్యాలయాల్లో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నబోజన కార్మికులకురూ.10వేల వేతనం, గ్యాస్‌సబ్సిడీ, గుర్తింపు కార్డులు, యూనిఫాంలు ఇవ్వాలని కోరారు.

అధికారులపై చర్యలు తీసుకోవాలి

బెజ్జూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): అటవీ అధికారుల నిర్లక్ష్యంతో పులిదాడిలో నిండుప్రాణం బలైందని మండల సర్‌మేడి కొడిపె శంకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆదివాసీ భవనంలో ఆయన మాట్లా డుతూ పులిదాడిలో గతేడాది ఇద్దరు, తాజాగా గన్నారం గ్రామానికి చెందిన మహిళ మృతిచెందడం బాధాకరమన్నారు. ఇందుకు బాధ్యులుగా అటవీఅధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తున్న కాంగ్రెస్

- మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎమ్మెల్యే కోవలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు

ఆసిఫాబాద్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): పదేళ్లబంగారు పాలనను పదినెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అన్నారు. శుక్రవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన దీక్షదివస్ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోవలక్ష్మితో కలిసి ఆయన హాజరయ్యారు. చిల్డ్రన్స్ పార్కులోని అమరవీరుల స్థూపం వద్ద, బస్టాండు సమీపంలోని తెలంగాణ తల్లివిగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ సంపూర్ణ తెలంగాణ సాధన కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం కోసం సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్న కేసీఆర్ చరిత్ర పుటల్లోకి ఎక్కారని పేర్కొన్నారు. నవంబరు 29 సువర్ణ అక్షరాలతో రాయబడిన రోజని తెలిపారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ ఎవరికీ భయపడేది లేదని రానున్న స్థానిక సంస్థల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలతోపాటు ఎంపీపీ, జడ్పీచైర్మన్ పదవులను బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. దీక్షాదివస్ సందర్భంగా ఏర్పాటుచేసిన ధూంధాం అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో నాయకులు సరస్వతి, కలాం, వెంకన్న, సలీం, అలీబీన్ అహ్మద్, యాదవరావు, జగదీష్, శ్రీనివాసరావు, రవి, ద్రుపతాబాయి, సంగీత, ఉమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దీపక్ తివారితో కలిసి జిల్లాఅధికారులతో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాపాలన విజయోత్సవాలను డిసెంబరు1నుంచి 9వరకు ఘనంగా నిర్వహించాలని తెలిపారు.

డిసెంబరు1న విద్యా శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి స్వీట్లు పంపిణీ చేయాలని, సీఎం కప్ ఆటల పోటీల నిర్వహణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2నజిల్లాలో ట్రాన్స్ జెండర్స్‌కొరకు క్లినిక్ ప్రారంభించేందుకు ఏర్పా ట్లు చేయాలని, 3న మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయాలను విద్యుత్ దీపకాం తులతో అలంకరించాలని, వైద్యపరీక్షలు, కంటి పరీక్షల శిబిరాలు నిర్వహించాలని, పారిశుధ్య కార్మికుల రక్షణకిట్లు, పీపీఈ కిట్లు పంపిణీ చేయాలని, మున్సిపల్ పరిధిలో సంవత్సరంలో చేట్టిన పనుల జాబితా ప్రదర్శించాలని తెలిపారు. 4న పెద్దపల్లిజిల్లాలో జరిగే కార్యక్రమాలలో గ్రూపు-4ద్వారా ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తామన్నారు. 5న జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఇందిరా మహిళాశక్తికేంద్రాల వద్ద, 6నజిల్లాలో గృహజ్యోతి ద్వారా జీరో కరెంటు బిల్లులపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. 7న మున్సిపాలిటీ, పంచాయతీలలో ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 8న వివిధశాఖల ద్వారా కార్యక్రమాలు, 9న హైదరాబాద్‌లో జరిగే ప్రజాబహిరంగ సభలో జిల్లా నుంచి రెండు వందల మందిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి కార్యాలయంలో సంవత్సరం పూర్తైన సందర్భంగా లోగోలు ఉంచాలని, సంవత్సరంలో సాధించిన లక్ష్యాలు, చేపట్టిన పనుల నివేదికలను శనివారంలోగా శాఖల వారీగా ముఖ్య ప్రణాళిక అధికారికి అందించాలని తెలిపారు.

ప్రమాదవశాత్తు పత్తిదగ్ధం

చింతలమానేపల్లి, నవంబరు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బాబాసాగర్ గ్రామంలోని గుర్లెప్రభాకర్ ఇంట్లో నిల్వ చేసిన దాదాపు 40క్వింటాళ్ల పత్తి దగ్ధమయ్యింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఒక్కసారిగా మంటలు వచ్చాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పివేసేలోపే నష్టం జరిగింది. షార్ట్ సర్క్యూట్‌తోనే ఈ ప్రమాదం జరిదగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇంట్లో ఉన్న నిత్యావసర వస్తువులు కూడా దగ్ధమయ్యాయి. దీంతో బాధితుడు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.

గుడుంబా స్వాధీనం

బెజ్జూరు, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): మండలంలోని లంబాడీగూడ గ్రామంలో శుక్రవారం పదిలీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.





సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి

అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి **చందాదారులు** గా చేరాలనుకుంటున్నారా!

అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.

పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు మా సిబ్బంది సదా మీ సేవకు సిద్దంగా ఉంటారు

మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

విద్యార్థినులకు విద్యతోపాటు నాణ్యమైన భోజనం పెట్టాలి

- గిరిజన సంక్షేమశాఖ అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి



విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి

వాంకిడి, నవంబరు 29(ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి అన్నిసదుపాయాలు కల్పించాలని గిరిజన సంక్షేమశాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్‌రెడ్డి అన్నారు. వాంకిడి గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో ఇటీవల అస్వస్థతకు గురైన శైలజ అనే విద్యార్థిని మృతి చెందిన నేపథ్యంలో శుక్రవారం పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో భోజనం, మంచి నీరు, వంటశాల, తరగతిగదులు, డార్మెట్రీని, మౌళిక సదుపాయాలను పరిశీలించారు. విద్యార్థినులతోకలిసి భోజనం చేశారు. గతనెల 30న విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటనపై విద్యార్థినులను, ఉపాధ్యాయులను, వర్కర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆస్పత్రిలో జ్వరంతో బాధపడుతున్న ఇద్దరు విద్యార్థినులను పరామర్శించి ఆరోగ్యపరిస్థితిపై డాక్టర్ని అడిగితెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినులతో ఫుడ్‌కమిటీ, శానిటేషన్ కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం చేస్తున్న వంటకాలను పరిశీలించాలని విద్యార్థినులకు సూచించారు. ఏ రోజు ఏఏ కూరగాయాలు ఇస్తున్నారు, ఉదయం అందిస్తున్న అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అందిస్తున్న భోజన వివరాలను ప్రతిరోజు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. వంటకాల్లో అన్నం ఉడకకపోయినా, కుళ్లిన కూరగాయలు తీసుకువచ్చినా వార్డెన్‌ను, హెచ్‌ఎంను ప్రశ్నించాలని విద్యార్థినులకు సూచించారు. పాఠశాలలో 571మంది విద్యార్థినులకు సరిపడ సదుపాయాలు లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. పాఠశాలలోని బాత్‌రూమ్ నీళ్ల బయటికి వెళ్లడానికి నిర్మించిన డ్రెయినేజీలో చెత్త నిండి ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలకు అవసరమైన అదనపుగదులు, డైనింగ్‌హాల్, మరుగుదొడ్లు, సైడ్‌డ్రైన్ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని వెంటనే ప్రతిపాదనలు పంపించాలని డీటీడీవో రమాదేవి, ఐటీడీఏ ఏఈ నిజామొద్దిన్‌ను ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు సైతం పాఠశాలను సందర్శిస్తూ అవసరం ఉన్నవాటికి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని అన్నారు. విద్యార్థినులు బయటి నుంచి ఆహారపదార్థాలను తీసుకువచ్చి తినడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదరయ్యే అవకాశాలు ఉన్నాయని, ఎవరూ బయటి ఆహారపదార్థాలను తినవద్దని పేర్కొన్నారు. ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా అన్నిచర్యలు తీసుకుకోవాలని డీటీడీవోను ఆదేశించారు.

- పది విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..

పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఇన్‌చార్జీ హెచ్‌ఎం నారాయణమూర్తిని ఆదేశించారు. పాఠశాలలో 571మంది విద్యార్థినులకుగాను ప్రస్తుతం 320మంది ఉన్నారని మిగితా విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ప్రత్యేకతరగతులు నిర్వహించి వందశాతం ఉత్తీర్ణత సాధించేలా కృషిచేయాలన్నారు. విద్యార్థులకు విద్యతోపాటు, క్రీడలు, వ్యాయామం ఎంతైనా అవసరమని ఆ దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ఆయన వెంట డీటీడీవో రమాదేవి, తహసీల్దార్ రియాజ్ అలీ, గిర్దావార్ మాజీద్ ఉన్నారు.